# న్యాయవ్యవస్థ

1. భారత న్యాయవ్యవస్థ లక్షణాలు?

జ: **స్వయం ప్రతిపత్తి, ఏకీకృత వ్యవస్థ**

2. స్వయం ప్రతిపత్తి ఉన్న న్యాయశాఖ అంటే ఏమిటి?

జ: **శాసన నిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖకు బాధ్యత వహించక స్వతంత్రంగా పని చేసే న్యాయవ్యవస్థ**

3. ఏకీకృత న్యాయవ్యవస్థ అంటే ఏమిటి?

జ: **మొత్తం న్యాయ స్థానాలు ఉన్నత న్యాయ స్థానం నియంత్రణలో పని చేసే విధానం**

4. ఏ చట్టం ద్వారా సుప్రీంకోర్టును ఏర్పాటు చేశారు?

జ: **1773 రెగ్యులేటింగ్ చట్టం**

5. 1774లో కలకత్తాలో సుప్రీంకోర్టును ఏర్పాటు చేసినప్పుడు న్యాయమూర్తుల సంఖ్య?

జ: **ముగ్గురు న్యాయమూర్తులు, ఒక ప్రధాన న్యాయమూర్తి (హేలిజహంపే)**

6. ప్రస్తుత సుప్రీంకోర్టు ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

జ: **28–1–1950**

7. సుప్రీంకోర్టు ప్రారంభంలో న్యాయ మూర్తుల సంఖ్య?

జ: **ఏడుగురు న్యాయమూర్తులు, ఒక ప్రధాన న్యాయమూర్తి (హెచ్.జె.కానియా)**

8. సుప్రీంకోర్టులో ప్రస్తుతం ఎంత మంది న్యాయమూర్తులు ఉన్నారు?

జ: **30 మంది న్యాయమూర్తులు, ఒక ప్రధాన న్యాయమూర్తి (ఎస్‌హెచ్ కపాడియా)**

9. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పెంచే అధికారం ఎవరికి ఉంది?

జ: **పార్లమెంట్**

10. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తుల నియామకంలో సీనియారిటీని ధిక్కరిం చిన సందర్భాలు?

జ: **1973లో నాల్గో వ్యక్తి ఐన ఎ.ఎన్. రాయ్‌ని, 1977లో రెండో వ్యక్తి ఐన ఎం.హెచ్ బేగ్‌ను నియమించారు.**

11. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ కాలం ఎంత?

జ: **పదవీ కాలం నిర్ణయించలేదు. పదవీ విరమణ వయసు 65 ఏళ్లు.**

12. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల జీతభత్యా లను ఎవరు నిర్ణయిస్తారు?

జ: **పార్లమెంట్**

**(సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు)**

13. ప్రస్తుతం న్యాయమూర్తుల జీతం ఎంత?

జ: **ప్రధాన న్యాయమూర్తికి ₹1,00,000, ఇతరులకు ₹90,000.**

14. న్యాయమూర్తుల తొలగింపు గురించి తెలిపే అధికరణం?

జ: **అధికరణం-124 (4)**

15. సుప్రీంకోర్టు న్యాయమూర్తులను ఎవరు తొలగిస్తారు?

జ: **పార్లమెంట్ అభిశంసన తీర్మానం మేరకు రాష్ట్రపతి**

16. అభిశంసన తీర్మానాన్ని ఏ సభలో ప్రవేశపెట్టాలి

జ: **ఏ సభలోనైనా (లోక్‌సభలో 100 మంది మద్దతుతో, రాజ్యసభలో 50 మంది మద్దతుతో)**

17. ఇప్పటి వరకు ఏ న్యాయమూర్తిపై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు?

జ: **జస్టిస్ వి. రామస్వామి(1991-93)**

18. ప్రస్తుతం ఏ న్యాయమూర్తులపై అభిశంసన ప్రక్రియ కొనసాగుతోంది?

జ: **జస్టిస్ సౌమిత్రసేన్, జస్టిస్ దినకరన్**

19. సుప్రీంకోర్టు ప్రధాన న్యామూర్తిగా పదవీ విరమణ చేసి, రాష్ట్రపతిగా పోటీ చేసి ఓడిపోయిన తెలుగు వ్యక్తి?

జ: **కె. సుబ్బారావు**

20. న్యాయ వ్యవస్థకు స్వయం ప్రతిపత్తిని కల్పించడానికి కారణాలు?

జ: **రాజ్యాంగ ఆధిక్యత, ప్రాథమిక హక్కుల పరిరక్షణ, కేంద్ర-రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారం, రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారం**

21. సుప్రీంకోర్టు ఏ అధికార పరిధిలోకి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల వివా దాల పరిష్కారం వస్తుంది?

జ: **ప్రారంభ అధికార పరిధి**

22. సుప్రీంకోర్టు సలహా పూర్వక అధికార పరిధి గురించి తెలిపే అధికరణం?

జ: **అధికరణం 143**

23. ఇప్పటివరకు వివిధ రాష్ట్రపతులు ఎన్ని సార్లు సుప్రీం కోర్టు సలహాను కోరారు?

జ: **14 సార్లు (మొదటిసారి ఢిల్లీ న్యాయ చట్టాలు-1951, చివరగా లాభదాయక పదవులు-2006)**

24. కోర్టు ధిక్కార నేరం రుజువైతే ఎంత మేరకు శిక్ష వేయొచ్చు?

జ: **₹2 వేల జరిమానా, 6 నెలల జైలు శిక్ష**

25. న్యాయ సమీక్ష విధానాన్ని ఎక్కడి నుంచి గ్రహించారు? **టజ: అమెరికా**

26. న్యాయ సమీక్ష అంటే?

జ: **శాసనాలు రాజ్యాంగ బద్ధంగా ఉన్నాయా, లేదా అని పరిశీలించే అధికారం.**

27. న్యాయసమీక్ష గురించి తెలిపే అధికరణం?

జ: **పరోక్షంగా అధికరణం 13(2)**

28. అల్ట్రావైరస్ అంటే?

జ: **ఏదైనా శాసనాన్ని సమీక్షించి రాజ్యాంగ విరుద్ధమైందిగా ప్రకటించడం.**

29. న్యాయ వ్యవస్థ న్యాయసమీక్ష అధికారాన్ని కుదించిన రాజ్యాంగ సవరణలు?

జ: **24, 25వ సవరణలు**

30. న్యాయ సమీక్ష అధికారాన్ని యథావిధిగా తిరిగి పునఃరుద్ధరించిన రాజ్యాంగ సవరణ? **జ: 44వ సవరణ**

31. న్యాయ సమీక్ష అధికారం రాజ్యాంగ మౌలిక సూత్రంలో భాగమని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?

జ: **మినర్వామిల్స్ వర్సెస్ ఢిల్లీ ప్రభుత్వం –1980**

32. రాజ్యాంగంలో గుర్తించిన ప్రాథమిక హక్కులను సవరించడానికి, కుదించ డానికి పార్లమెంట్‌కు అధికారం లేదని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?

జ: **గోలక్‌నాథ్ వర్సెస్ పంజాబ్ – 1967**

33. మౌలిక స్వరూపాన్ని తప్ప రాజ్యాంగం లోని ఏ అంశాన్నైనా మార్చే అధికారం పార్లమెంట్‌కు ఉందని సుప్రీంకోర్టు ఏ కేసులో పేర్కొంది?

జ: **కేశవానంద భారతి వర్సెస్ కేరళ –1973**

34. చారిత్రాత్మక కేశవానంద భారతి కేసులో తీర్పు ఇచ్చినపుడు ప్రధాన న్యాయమూర్తి?

జ: **ఎస్ఎం సిక్రి**

35. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలకు సమప్రాధాన్యముంది. ఇవి ఉమ్మడిగా సామాజిక విప్లవానికి ప్రతీక. కాబట్టి ఒక దానిపై మరొకటి ఆధిపత్యం కొనసాగిం చరాదని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?

జ: **మినర్వామిల్స్ వర్సెస్ ఢిల్లీ ప్రభుత్వం**

36. వ్యక్తిగత ఆస్తిని ప్రజాఉపయోగం కోసం తీసుకున్నప్పుడు తగిన నష్ట పరిహారాన్ని చెల్లించాలని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?

జ: **బెల్లా బెనర్జీ వర్సెస్ పశ్చిమ బెంగాల్**

37. రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?

జ: **ఇంద్రసహాని వర్సెస్ భారత ప్రభుత్వం –1992**

38. విద్యా హక్కు కూడా ప్రాథమిక హక్కు అయిన జీవించే హక్కులో అంతర్భాగమని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?

జ: **ఉన్నిక్రిష్ణన్ కేసు – 1993**

39. 'సమాఖ్య' విధానం రాజ్యాంగ మౌలిక స్వరూపంలో అంతర్భాగమని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?

జ: **ఎస్.ఆర్ బొమ్మై కేసు – 1995**

40. హైకోర్టు గురించి తెలిపే అధికరణలు?

జ: **అధికరణం – 214 నుంచి 231 వరకు**

41. అతి ప్రాచీన హైకోర్టు?

జ: **కలకత్తా హైకోర్టు – 1862**

42. ప్రస్తుతం దేశం మొత్తంలో హైకోర్టుల సంఖ్య ఎంత?

జ: **21**

43. ప్రకరణ 231 ప్రకారం ఒకటి కంటే ఎక్కువ రాష్ట్రాలకు ఒకే హైకోర్టు ఏర్పాటు చేయొచ్చు. ప్రస్తుతం ఉమ్మడి హైకోర్టు ఉన్న రాష్ట్రాలు ఏవి?

జ: **పంజాబ్ – హర్యానాకు కలిపి చండీగఢ్‌లో, మహారాష్ట్ర – గోవాకు కలిపి ముంబైలో, ఏడు ఈశాన్య రాష్ట్రాలకు కలిపి గౌహతిలో హైకోర్టులున్నాయి.**

44. హైకోర్టు అధికార పరిధిని పెంచే అధికారం ఎవరికి ఉంది

జ: **పార్లమెంట్.**

45. ప్రత్యేక హైకోర్టున్న ఏకైక కేంద్ర పాలిత ప్రాంతం?

జ: **ఢిల్లీ (1966లో స్థాపించారు)**

46. హైకోర్టును రాష్ట్ర రాజధానిలో కాకుండా ఇతర ముఖ్యపట్టణంలో ఉన్న రాష్ట్రాల ఏవి?

జ: **రాజస్థాన్ – జోథ్‌పూర్**

**ఉత్తరాంచల్ – నైనిటాల్**

**ఒడిశా – కటక్**

**ఉత్తరప్రదేశ్ – లక్నో**

**మధ్యప్రదేశ్ – జబల్‌పూర్**

**కేరళ – ఎర్నాకుళం**

**అస్సాం – గౌహతి**

**ఛత్తీస్‌గఢ్ – బిలాస్‌పూర్**

47. హైకోర్టు న్యాయ మూర్తుల సంఖ్యను ఎవరు నిర్ణయిస్తారు?

జ: **రాష్ట్రపతి**

48. హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సును 62 నుంచి 65 ఏళ్లకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా పెంచారు?

జ: **114వ సవరణ**

49. అధికరణం 221 ప్రకారం హైకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలను ఎవరు నిర్ణయిస్తారు? జ: **పార్లమెంట్**

50. హైకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలను ఎక్కడి నుంచి చెల్లిస్తారు?

**జ: రాష్ట్ర సంఘటిత నిధి**

51. హైకోర్టు న్యాయమూర్తుల పెన్షన్ ఎక్కడి నుంచి చెల్లిస్తారు?

**జ: కేంద్ర సంఘటిత నిధి**

52. ప్రస్తుతం హైకోర్టు న్యాయమూర్తుల జీతం ఎంత?

**జ: ప్రధాన న్యాయమూర్తికి ₹90,000 ఇతర న్యాయమూర్తులకు ₹80,000**

53. హైకోర్టు న్యాయమూర్తులను తొలగించే అధికారం ఎవరికి ఉంది?

**జ: పార్లమెంట్ అభిశంసన తీర్మానం మేరకు రాష్ట్రపతి**

54. రిట్ల జారీ విషయంలో ఏ కోర్టుకు విస్తృత అధికార పరిధి ఉంది?

**జ: హైకోర్టు – అధికరణం 226**

55. మరణశిక్ష విధించే అధికారమున్న అత్యంత కింది కోర్టు?

**జ: జిల్లా కోర్టు**

56. జిల్లా కోర్టు న్యాయమూర్తులను నియమించే, తొలగించే అధికారం ఎవరికి ఉంది?

**జ: గవర్నర్**

57. కింది కోర్టు న్యాయమూర్తులను ఎవరు నియమిస్తారు?

**జ: హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సలహా మేరకు రాష్ట్ర సర్వీస్ కమిషన్.**

58. జాతీయ న్యాయ వ్యవస్థకు సంబంధించి ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం ప్రవేశపెట్టి నపుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు?

**జ: జస్టిస్ పి.ఎన్. భగవతి**

59. ఇటీవల ఈ–కోర్టులను ప్రవేశపెట్టిన రాష్ట్రం? **జ: గుజరాత్**

60. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేసిన మొదటి మహిళ?

**జ: లీలాసేత్**

61. భారత రాజ్యాంగంపై అంతిమ వ్యాఖ్య చేసే అధికారం ఎవరికి ఉంది?

**జ: సుప్రీంకోర్టు**

62. ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లదని 1975లో తీర్పు ఇచ్చిన అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి? **జ: జస్టిస్ సిన్హా**

63. లోక్ అదాలత్‌ల ఏర్పాటుకు కృషి చేసిన ప్రముఖుడు?

**జ: లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్**

# 2008 గ్రూప్-2లో అడిగిన ప్రశ్నలు

1) సాధారణ ప్రజలు దేశపతాకాన్ని ఎగురవే యరాదనే నిబంధనను తొలగించాలని ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేసిన వ్యక్తి ఎవరు?

1) నవీన్ మిట్టల్ 2) నవీన్ జిందాల్

3) నవీన్ సింగ్4) నవీన్ మిత్రా

జ: 2

2) లౌకిక వాదం రాజ్యాంగంలో ఒక మూల లక్షణం. దీనిని తొమ్మిది మంది న్యాయ మూర్తులతో సుప్రీంకోర్టు ఏ కేసులో నిర్ణయించింది?

1)ఎస్ఆర్ బొమ్మై వర్సెస్ భారత యూనియన్

2) కూపర్ వర్సెస్ భారత యూనియన్

3) రోలీ వర్సెస్ భారత యూనియన్

4)ప్రదీప్ జైన్ వర్సెస్ భారత యూనియన్

జ: 4

3) విద్యా సంస్థల్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయడాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తూ 2007లో సుప్రీంకోర్టు స్టే విధించింది. తీర్పును ఎవరి ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ఇచ్చింది?

1) రవి చంద్రన్ 2) ఇంద్రసహాని

3) అశోక్ కుమార్ ఠాకూర్

4) కేశవానంద

జ: 3